అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 12 మార్చి 2023 పేజీలు : 04

ప్రజాగరుడ సేవ వాహనంపై నారసింహుడు

కదిరి టౌన్, మార్చి 11 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మీనరసింహస్వామిబ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ మహా విష్ణువు ప్రజా గరుడ సేవపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తొలుత శ్రీహరికి యాగ శాలలో నిత్య కైంకర్యములు, మహా నివేదన, మహా నైవేద్యం, మంగళ హారతులు ఇచ్చి తదతర వైదిక ప్రక్రియలన్నీ పర్తి చేసిన పిమ్మట, ప్రధాన అర్చకులు, ఆలయ చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, ఈఓ పట్టెం గురు ప్రసాద్, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథి ఆచార్యులు, అంజనాచార్యులు, పాలక మండలి సభ్యులు, శ్రీదేవి భూదేవి సమేతుడైన వసంత వల్లభున్ని ప్రజా గరుడ సేవ వాహనంపై ఆశీనులను చేశారు. మంటపోత్సవానికి తీసుకొచ్చారు. అనంతరం ధ్వజా రోహణ చేసిన ధ్వజస్తంభం నుంచి ప్రజా గరుడ సేవ వాహనంలో ఖాద్రీషుడు తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ప్రజా గరుడ సేవ విశేషమేమిటంటే 75 శాతం వాహన సేవలు స్వామివి పూర్తి అయినవన్న సంకేతాలు ఇవ్వడమే ఈ ప్రజా గరుడ సేవ విశిష్టత అని పురాన గాథలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం రాత్రి వరకు భక్తాదులు విశేషంగా దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ధ్వజస్తంభం వద్ద మహిళలు మొక్క బడులు మొక్కు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజారెడ్డి, రమేష్, భరత్, రాజేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి ఎన్నికల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

ఎన్నికల ప్రక్రియపై పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:

ఈ నెల 13వ తేది జరగనున్న శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం క్యాంపు కార్యాలయం నందు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ బృందాల ఎంపికకు నిర్దేశించిన ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేశామని, కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలలో పట్టభద్రుల నుండి 49 మంది అభ్యర్థులు, ఉపాధ్యాయుల నుండి 12 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉందని, సాధారణ ఎన్నికల్లో ఓటు వేసినట్లుగా కాకుండా, తమకు నచ్చిన అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో ఎంత మంది అభ్యర్థులు ఉన్నారో వారి పేర్లకు ఎదురుగా 1,2,3,4... ఇలా అంకెలను బ్యాలెట్‌పేపర్‌పై వేయాల్సి ఉంటుందన్నారు. తిరిగి వైలెట్ పెన్నును పోలింగ్ అధికారికి అందజేయాలన్నారు. ఓటరు పోలింగ్ కేంద్రానికి తమకు అందించిన స్లిప్‌తో పాటు ఎన్నికల సంఘం జారీ చేసిన

మిగతా 4లో...

శాసనమండలి ఎన్నికలు వైఎస్ జగన్‌కు అగ్ని పరీక్ష

వైసిపి ప్రయోగం ఫలిస్తుందా..? వికటిస్తుందా..!!

- వైసిపి, టిడిపి మధ్య నువ్వా నేనా..? - 13న ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

ఆర్.భోగేశ్వర్‌రెడ్డిఅనంతపురం

అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో ఈ నెల 13న మూడు గ్రాడ్యుయేట్ శాసనమండలి స్థానాలకు, రెండు ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు జరిగే ఎన్నికలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అగ్ని పరీక్ష కానున్నాయి. ఈ ఎన్నికలు శాసనసభ ఎన్నికలకు రెఫరెండమ్ కానప్పటికీ శాసనమండలి ఎన్నికల గోదాములో ఉత్సాహంతో దిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు ఎలా తీర్పు ఇస్తారన్నది ఆసక్తికరపరిణామం. వివిధ కారణాల వల్ల వైసిపి



ప్రభుత్వంపై ఉపాధ్యాయ లోకం అసంతృప్తిగా ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్తానాలతోపాటు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానంలోను, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానంలోనూ వైసిపి అభ్యర్థులను బరిలోకి దించింది. గతంలో ఎప్పుడూ కాంగ్రెస్‌కానీ, టిడిపి ఇతర రాజకీయ పార్టీలు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పార్టీల తరుపున అభ్యర్థులను నిలపలేదు. ఈ ఎ న్నికలు పిడిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాల ఎన్నికలగానే చూసేవారు. వారే ఎన్నికల్లో నిలబడేవారు, వారే ప్రచారం చేసుకునేవారు. ఈ ఎన్నికల్లో ఇప్పుడు కూడా తెలుగుదేశ ంపార్టీ నేరుగా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థులను నిలపలేదు. మూడు పట్టభద్రుల శాసనమండలి స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే వైసిపి స్వయంగా మూడు పట్టభద్రుల స్థానాలతోపాటు రెండు ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు పార్టీ పేరుతో అభ్యర్థులను ప్రస్తుతం బరిలోకి దింపి తమ అదృష్టాన్ని పరీక్షించు కొనేందుకు సిద్ధం అయ్యింది. ఉపాధ్యాయులు, ఉద్యోగులలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతున్నా ఎన్నికల పోటీలో వైసిపి దిగడానికి కారణం వ్యూహమా..? లేక అత్యుత్సాహమా..? అన్నది తేలాది. ఈ ఎన్నికల్లో విజేతగా బయటపడుతుందా..? చేతులు కాల్చుకుంటుందా ప్రశ్నార్థకంగా తయారైంది. ప్రస్తుతం తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్తానాలకు తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎ న్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచి సతా తచాటాలని వైసిపి వ్యూహాలు రచిస్తుంటే వైసిపి అభ్యర్థులను ఓడించి తమ పార్టీ వారిని, తమ

మిగతా 4లో...

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్)కు

మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యతా ఓటు వేసి వేయించి గెలిపించ ప్రార్థన.

ఉన్నత చదువులు ఇంగ్లాండ్‌లో... ప్రజాసేవ రాయలసీమలో...

కరోనా కష్టకాలంలో ప్రాణాన్ని పణంగా పెట్టి ఉపాధ్యాయులకు సేవ చేసిన సమాజ సేవకుడు, ఉన్నత విద్యావంతుడు Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్)ను గెలిపించుకుందాం.

ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం.

టీచర్లను కన్ఫ్యూజ్ చేయడానికి అనిల్ అనే ఇంకొక అభ్యర్థితో నామినేషన్ వేయించిన కుట్రదారులకు బుద్ధిచెప్పండి.

నమూనా బ్యాలెట్ పత్రం

క్రమ సంఖ్య	అభ్యర్థి పేరు	ప్రాధాన్యత ఓటు
1		
2		
3		
4		
5	Dr. చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి (రూపాయి డాక్టర్) Dr. Chamala Anil Venkata Prasad Reddy (Rupai Doctor)	1 నంబర్ ఇక్కడ రాయాలి
6		
7		
8		
9		
10		
NOTA		

❖ పేరు మందు Dr.
❖ పేరు తర్వాత రూపాయి డాక్టర్
❖ ఫోటోలో స్టెతస్కోప్
❖ సీరియల్ నెం. 5 ఈ 4 గుర్తులు ఉంటాయి.

పోలింగ్ తేది : 13-03-2023
ఉదయం : 8.00 గం॥ నుండి సా॥ 4.00 వరకు

ఉపాధ్యాయుల మనసుదోచేది ఎవరు ?

ఉపాధ్యాయ వర్గాలలో పెరిగిన ఎం.వి. రామచంద్రారెడ్డి గ్రాఫ్

రెండవ స్థానం కోసం వంటేరు కత్తి మధ్య వార్ - త్రిముఖ పోటీలో ఎం.వి. ముందుంజ

అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొంది. ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, కత్తి నరసింహారెడ్డి, **ఎంవి రామచంద్రారెడ్డి**లతోపాటు మొత్తం 12 మంది అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోబోతున్నారు. గత శాసనమండలిలో మొదటి రెండవ స్థానాల్లో నిలిచిన కత్తి నరసింహారెడ్డి ఒంటేరు శ్రీనివాసులురెడ్డితో పాటు ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు **ఎం.వి.రామచంద్ర రెడ్డి** కూడా పోటాపోటీగా బరిలో నిలిచారు. ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి కత్తి నరసింహారెడ్డిల కంటే భిన్నంగా ఎంవి రామచంద్రారెడ్డి ప్రచారం నిర్వహిస్తూవచ్చారు అటు ప్రైవేటు ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయులందరి మద్దతు కూడా గడుతూ బరిలో ఉన్న 12 మంది అభ్య ర్థులలో **యం.వి.** కి విజయం భాయమనే దిశగా మద్దతు కూడగట్టుకున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘాలతో పాటు 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో **యం.వి.** కి ఎన్నికల ముందే వారు వన్ సైడ్ చేసేశారు. గత శాసనమండలి ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కత్తి నరసింహారెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని ఎస్.టి.యు రాష్ట్ర నాయకత్వం ఎన్నికల్లో కూడా కత్తి నరసింహారెడ్డి ద్వంద వైఖరి అవలంబించాడని ఆ సంఘంలో ఒక వర్గం పూర్తిగా కత్తి నరసింహారెడ్డికి వ్యతిరేకంగా పనిచేయడం కత్తికి చాలా మైనస్ అయింది. మరొకవైపు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి పైన కూడా అనేక ఆరోపణలు ఉన్నాయి మోడల్ స్కూల్ లో పనిచేసేటువంటి ఉపాధ్యాయులకు జీతాలు పెంచిస్తామని పర్మినెంట్ చేయిస్తామని ఇలా అనేక హామీల ఇచ్చి వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేశాడన్న ఆరోపణలు ఉన్నాయి. త్రిముఖ పోటీలో కత్తి నరసింహారెడ్డి గత తప్పిదాలతోనూ ఒంటేరు శ్రీనివాసులు రెడ్డిలు ఆరోపణలతో రేసులో **యం.వి.** కన్నా వెనుకబడిపోయారన్న వాదనలు నిండుగా ఉన్నాయి. అధికార గణంతోనూ అధికారపక్షంతోను మంచి సంబంధాలు ఉండి ఒక వ్యవస్థతో ఉన్నటువంటి **యం.వి.** లాంటి వారితో తమ సమస్యల పరిష్కారం అవుతుందని ఉపాధ్యాయ వర్గం మొత్తం భావిస్తోంది గతంలో **యం.వి.** చేసిన అనేక సామాజిక కార్యక్రమాలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘ నేతగా చేసిన అనేక మంచి పనులు ఆయనను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయ శిఖరాలకు చేర్చే విధంగా ఉంది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నెలకొన్న బోతున్న త్రిముఖ పోటీలో**యం.వి. రామచంద్రారెడ్డి** సులభంగా గట్టెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్న ఎన్నికలు వారి భవిష్యత్తును దిశా నిర్దేశం చేయబోతున్నాయి.

మెజార్టీ ప్రైవేట్, ప్రభుత్వ టీచర్లు రూపాయి డాక్టర్ వైపే

రూపాయి డాక్టర్

అనంతపురం కల్చరల్, మార్చి 11 ప్రభాతవార్త

అధికార పార్టీ అభ్యర్థి తన స్కూల్‌లో పని చేస్తున్న ప్రైవేట్ టీచర్ల సంక్షేమాన్ని ఏరోజు పట్టించుకోలేదు కానీ వాళ్లఓట్లతో అందల మెక్కాలనుకుంటున్నాడు. ఆ కోటను బద్దలు కొట్టాడని,ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల అభిమానాన్ని రూపాయి డాక్టర్ చూరగొన్నారని, శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి టీచర్లు,మద్ధతుదారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెజార్టీ ప్రైవేట్ టీచర్లు, ప్రభుత్వ టీచర్లు రూపాయి డాక్టర్ వెంట ఉన్నారనే ఇంటెలిజెన్స్ రిపోర్టు రావడంతో ఆయనను కేసులో ఇరికించి, ఈరెండు రోజులు ఇబ్బంది పెట్టి పోల్ మానేజ్‌మెంట్‌లో అక్రమాలు చేసి గెలవాలనే పన్నాగంతో ఆయన అరెస్టుకు తెరలేపినట్లు తెలుస్తోందని అన్నారు. కరోన ఫస్ట్ వేవ్‌లో ప్రాణాన్ని పణంగా పెట్టి సమాజానికి టీచర్లకు చేయి పట్టుకుని మరీ చికిత్స చేసిన ఒక డాక్టర్ మీద ఇన్ని కుట్రలు అవసరమా..? గత ఆరు నెలల నుంచి ఎన్నో కుట్రలు కుతంత్రాలు ఒక డాక్టర్ అందునా విదేశాల్లో చదువుకుని కోట్ల జీతాలు వదిలసి తన దేశం కోసం వచ్చిన మేధావి మీద ఒకటి కాదు రెండు కాదు ఎన్నో కుట్రలు. అధికార పార్టీ అభ్యర్థి ఏకంగా బాక్సులలో కరపత్రాలు పెట్టి మరీ పంచినా, అది స్టేట్ మొత్తం న్యూస్ వచ్చినా ఒక్క కేసులేదు. ఇప్పుడు పార్టీ ఫండ్ తెచ్చుకుని, విచ్చల విడిగా డబ్బులు పంచుతున్నారు. అయినా ఒక్క కేసు లేదు. అలాంటిది రూపాయి డాక్టర్ డబ్బులు పంచుతున్నాడని, కేసు పెట్టడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా.. అన్నట్లు ఆయన వాహనాన్ని సీజ్ చేశారు. ప్రాణదానం చేసే ఆసుపత్రిలో కూడా పోలీసులతో రైడ్ చేయించారు. డా.చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా నేను నాతో ఉన్న టీచర్లు ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని, ఎన్నో కుట్రలను ఎదుర్కొని నిలబడ్డామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల తరుపున ధీటుగా పోరాడుతున్నామని అందుకే తన మీద తనతో ఉన్న టీచర్ల మీద కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని, అరచేయి అడ్డుపెట్టి సూర్యున్ని ఆపడం ఎవరి తరం కాదని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

- పట్టభద్రుల అభ్యర్థులు 49, ఉపాధ్యాయుల అభ్యర్థులు 12 మంది - ఓటర్స్‌కి గుర్తింపు కార్డ్స్ తప్పనిసరి

- ఎన్నికల విధులకి 1100 మంది పోలీసులు - రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 13వ తేదిన జరుగనున్న శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోనిమినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై చేస్తున్న ఏర్పాట్లను విలేకర్లుకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కడప, అనంతపురం, కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో పట్టభద్రుల నుంచి 49 మంది అభ్యర్థులు, ఉపాధ్యాయుల నుంచి 12 మంది అభ్యర్థులు ఎన్నికలలోపోటీ చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉందని, సాధారణ ఎన్నికల్లోఓటు వేసినట్లుగా కాకుండా, తమకు నచ్చిన అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో ఎంత మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారందరికీ కూడా వారి పేర్లకు ఎదురుగా 1, 2, 3, 4 ఇలా అంకెలను బ్యాలెట్ పేపర్‌పై వేయాల్సి ఉంటుందన్నారు. ఇందు కోసం ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారి అందజేసే వైలెట్ పెన్నుతో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో బ్యాలెట్ పేపర్‌పై అంకెలు వేసి బ్యాలెట్ పేపర్‌ను మడచి బ్యాలెట్ బాక్సులో వేయాల్సి ఉంటుందన్నారు. తిరిగి వైలెట్ పెన్నును పోలింగ్ అధికారికి అందజేయాలన్నారు. ఓటరు ఓటర్ కేంద్రానికి ఓటర్‌స్లిప్పుతోపాటు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డును లేదా ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు లేదా ఇతర ప్రైవేట్ పారిశ్రామిక సంస్థలు వారి ఉద్యోగులకు జారీ చేసిన గుర్తింపు కార్డు, ఎంపి, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, విశ్వవిద్యాలయం జారీ చేయబడిన డిగ్రీ లేదా డిప్లమో ఒరిజినల్ సర్టిఫికెట్ తదితర పత్రాలను చూపించి ఓటు వేయాల్సి ఉంటుందున్నారు. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల శాసనమండలి నియోజకవర్గాల్లో 3,30,124 మంది పట్టభద్రులున్నారని, ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 28,148 మందిఓ టర్లు ఉన్నారన్నారు. అలాగే అనంతపురం జిల్లా మాత్రమే తీసుకుంటే 68,341 మంది పట్టభ ద్రులు, 5564 మంది టీచర్ ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే మూడు జిల్లాల్లో పట్టభద్రులకు సంబంధించి 388 పోలింగ్ స్టేషన్లు, ఉపాధ్యాయులకు 175 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాలో పట్టభద్రులకు 84 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలలో 97 మంది పిఓలు, 27 మంది ఎపిఓలు, 103 మంది పోలింగ్ అధికారులు-1లు, మొత్తం 407 మంది సిబ్బంది, అలాగే టీచర్స్ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాలలో 41 మంది పిఓలు, 58 మంది ఎపిఓలు, 40 మంది పోలింగ్ అధికారులు-1లు,మొత్తం 139 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సుమారు 1100 మంది పోలీసులు ఎన్నికల విధులలో పాల్గొంటున్నారన్నారు. మండల,

మిగతా 4లో...



జగన్ పాలనలో చదువురాని వారుకూడా పట్టభద్రులే..!

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

-దొంగ ఓట్లు వేయడానికి వచ్చేవారిని అరెస్టుచేసి క్రిమినల్ కేసు పెట్టాలి
-పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల్లో గతంలో ఏ ముఖ్యమంత్రి జోక్యం లేదు
-కేంద్రం మెడలోంచుతానని చెప్పి జగన్ నేడు మోడీకు సాష్టాంగం చేస్తున్నారు
-ప్రతిపక్షమే ఉండకూడదంటున్న జగన్‌కు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది
-పోతుల, కత్తికు మొదటి ప్రాధ్యాన్యత భూమిరెడ్డికు రెండో ప్రాధాన్యత ఓటెయండి
-ఉరవకొండలో మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త

జగన్ పాలనలో చదువురాని వారుకూడా పట్టభద్రులేనని కేవలం ఒక మోబైల్ నంబర్‌పై 79 ఓట్లు చేర్పించడమే ఇందుకు నిదర్శనమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ఎద్దేవా చేశారు. శనివారం ఉరవకొండలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించడానికి వచ్చిన సందర్భంగా స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కె.రామకృష్ణ మాట్లాడుతూ అర్హత లేకుండా ఓటర్లుగా చేరిన వారికి, చేర్చుకున్న వారికి బుద్ధి చెప్పాలన్నారు. తిరుపతిలో ఒక ఇంటి డోర్ నంబర్‌తో 11 ఓట్లు, మరోచోట ఒక మహిళకు 18 మంది పట్టభద్రులైన భర్తలు ఉన్నట్లు ఓటర్ల జాబితా తయారు చేయడం చూస్తుంటే ఇవి ఎన్నికలా అన్న అనుమానం వేస్తుందన్నారు. ఎన్నికల్లో అక్రమాలు, ఈ తంతుపై ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేసినా స్పందన లేదని విమర్శించారు. దొంగ ఓట్లు వేయడానికి వచ్చే వారిని గుర్తించి అరెస్టుచేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారికి భవిశత్తులో ప్రభుత్వ ఏ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనం దక్కకుండా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం ఉండేది కాదని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులే చూసుకునేవారన్నారు. అయితే జగన్ వచ్చిన తరువాత ఆయనలో అధికార మదం పెరిగి అన్నింటా నేనే ఉండాలన్న దురాషకు పరాకాష్టగా నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు కొనసాగుతున్నాయన్నారు. ఇదివరకు దివంగత సీయం వై.ఎస్.ఆర్. మాజీ సీయం చంద్రబాబు కూడా ఎన్నడూ జోక్యం చేసుకోలేదన్నారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతోపాటు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలు కూడా తన పార్టీ వారే ఉండాలని నేడు నియంతృత్వ పోడకడలకు జగన్ దిగుతున్నారన్నారు కె.రామకృష్ణ వాపోయారు. గత ఎన్నికల్లో తనకు 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్ర మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తానని నమ్మబలికి ప్రజలను మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు గడిచినా నేడు 22 మంది ఎంపీలు, 9 మంది రాజ్యసభ సభ్యులు ఉంటే కేంద్ర మెడలు వంచడం అటుంచితే ఢిల్లీకు వెళ్లి మోడీకు సాష్టాంగ నమస్కారం చేసి వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బెదిరింపులకు దిగడమే కాకుండా అధికారులను భాగస్వాములను చేసి ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఉపాధ్యాయులకు 5వేలు, పట్టభద్రులకు 2వేల రూపాయలు డబ్బు పంచుతున్నారని ఆరోపించారు. సంపూర్ణ మద్య నిషేదానికి తూట్లు పొడుస్తూ రాష్ట్రంలో లిక్కర్ వ్యాపారంతో సంపాదించిన డబ్బు కోట్లకు కోట్లు జగన్‌వద్ద మూలుగుతూన్నాయని తాడేపల్లి ప్యాలెస్‌లో 2వేల రూపాయల నోట్ల కట్టల గుట్టలు ఉన్నాయని ఆరోపించారు. జగన్‌కు

మిగతా 4లో...

ఓట్ల కోసం లక్షలు...

- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం - రేపు పోలింగ్
- పట్టభద్రుల ఓటర్లకు రూ.2 వేలు..
- ఉపాధ్యాయ ఓటర్లకు రూ.5 వేల పంపిణీ..?

పామిడి, మార్చి 11 ప్రభాతవార్త

శాసనమండలి ఎన్నికల సమరం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులు ఉపాధ్యాయ ఓటుకు రూ.5 వేలు, పట్టభద్రుల ఓటుకు రూ.2 వేలు మరికొంత వెలకట్టి ఓటర్లకు ఆన్‌లైన్ ట్రాన్సెక్షన్ చేస్తూ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆయాపార్టీల శ్రేణుల ఖర్చుల కోసం రూ.లక్షలు వ్యయం చేస్తున్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడి, గుత్తి, గుంతకల్లు ప్రాంతాల్లో ఉపాధ్యాయ ఓటర్లు 962, పట్టభద్రుల ఓటర్లు 10656 కాగా ప్రత్యేకించి పామిడిలో ఉపాధ్యాయ ఓటర్లు 122, పట్టభద్రుల ఓటర్లు 1773 ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలు అధికార, ప్రతిపక్ష పార్టీలకు ప్రతిష్టాత్మకం కావటంతో వ్యూహాత్మకంగా పావులు కదుపుతూ ప్రత్యర్థి అభ్యర్థుల ఎత్తులకు పైఎత్తులను వేస్తూ ఓటర్లను తాయిలాలతో ప్రలోభపెడుతూ నగదును ఆన్‌లైన్ ద్వార ట్రాన్సెక్షన్ కార్యక్రమాన్ని యథేశ్చగా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 13న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండటంతో శనివారం సాయంత్రంతో ప్రచారపర్వం ముగిసింది. ఓటర్లను ఆకర్శించేందుకు అభ్యర్థులు సామ దాన భేద దండోపాయాలను ప్రయోగిస్తున్నట్లు తెలుస్తోంది. మరోపక్క రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు విశ్వ ప్రయత్నాలను చేస్తూనే పోలింగ్ శాతాన్ని పెంచుకోవటం ద్వార పట్టును సాధించాలన్న ఉద్దేశ్యంతో పార్టీల నాయకులు ఇక్కడ ఓటర్లగా వుండి ఎక్కడో స్థిరపడ్డ వారిని సైతం వెతికి పట్టుకుని ఎన్నికల రోజున ఓటును తమకే వేయాలని కోరుతున్నారంటే వారంతా ఎన్న

ఘనంగా కణేకల్లులో దీవాన్ పీర్ ఖాద్రి ఉరుసు మహోత్సవం

- దర్శించుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు

కణేకల్లు, మార్చి 11 ప్రభా తవార్త : మండల కేంద్రంలో అతి పురాతన దీవాన్ పీర్ ఖాద్రి ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈసం దర్భంగా ఉరుసు మహోత్సవం సందర్భంగా శనివారం రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ కాపు రామచంద్రారెడ్డి, కణేకల్లు వైసీపీ కన్వీనర్ కేశవరెడ్డి తోపాటు మండల వైసీపీ నాయకులు దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేసుకుని మొక్కుకున్నారు. ఉరుసు మహోత్సవానికి విచ్చేసిన ప్రజలు అందరూ ఆయూష్య ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : వైకాపా నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

శెట్టూరు, మార్చి 11 ప్రభాతవార్త : మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం స్థానిక వైకాపా నాయకులు ములకలేడు, శెట్టూరు, యాటకల్లు, చెర్లోపల్లి, లక్ష్మణ్‌పల్లి, మాకొడికి, చిన్నంపల్లి, బొచ్చుపల్లి, మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు అందరూ మొత్తం కలిసి ప్రతి సచివాలయం దగ్గరకు, పట్టభద్రుల ఓటర్ల వద్దకు వెళ్లి అమూల్యమైన ఓటును వైకాపా పార్టీ బలపర్చిన వెన్నపూస రవీంద్రరెడ్డికి, రామచంద్రారెడ్డిలకు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ పెరుగు తిమ్మరాజు, మాజీ సర్పంచు బొమ్మాజీ రమేష్, హరినాథ్, సత్యనారాయణరెడ్డి, విరుపాక్షి తోపాటు సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి రామా భీమప్ప, సింగరి వన్నూరుస్వామి, చిన్నంపల్లిసోమశేఖర్, సత్యనారాయణ, చింతర్లపల్లి అంజి, బాబురావు, గోవిందు, వన్నూరప్పతో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సోమఘట్టలో ఘనంగా శ్రీనరసింహస్వామి రథోత్సవం

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త : మండలంలోని సోమఘట్ట గ్రామ సమీపంలో వున్న మధుగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతసేవతో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం ఆలయ కమిటీ చైర్మన్ సానే రంగారెడ్డి, ఆలయ కమిటీ, గ్రామపెద్దలు, ఎంపిపి పురుషోత్తంరెడ్డి, భక్తుల సమక్షంలో నమో నారసింహాయ అంటూ రథాన్ని యువకులు ఉత్సాహంగా లాగి భక్తి భావాన్ని చాటుకున్నారు. బెంగుళూరు సేవాకర్తలు తెచ్చిన వివిధ రంగురంగుల పుష్పాలతో రథాన్ని అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ మరియు స్థానికులు మజ్జిగ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు మండలంలోని ప్రముఖులు, నిత్యం స్వామివారికి పూజా కార్యక్రమాలకు విరాళులు ఇచి సేవాకర్తలుగా కొనసాగుతున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

దళితులు నినాదాలు చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, మార్చి 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలో దళితుల సంఘ సేవ వ్యవస్థాపకులు అంకె తిప్పేస్వామి, సీనియర్ కళ్యాణదుర్గం ఎమ్మార్పిఎస్ నాయకులు దొనస్వామి ఆధ్వర్యంలో బెలుగుప్ప పోలీస్‌స్టేషన్ ఆవరణంలో దళితులపై దాడులు అరికట్టాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల క్రితం వజ్రకరూరు మండలంలో బిసి వర్గానికి చెందిన వారు ఎస్సీలపై దాడులు చేయడం వల్ల ఈ రోజు వజ్రకరూరు మండలంలో కొనకొండ్ల గ్రామానికి వెళ్తుంటే పోలీసులు అరెస్టు చేసి నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా అంకె తిప్పేస్వామి, ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ మంత్రులు ఏం చేస్తున్నారని, ఎస్సీ వర్గాలపై దాడులు చేస్తుంటే ఏమీ చేయకుండా తటస్థంగా ఉండటం మంచి పద్ధతికాదని వారు పేర్కొన్నారు. దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వన్నూరుస్వామి, తిప్పేస్వామి, ఎరగుడి వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బొమ్మనహాళ్, మార్చి 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తహశీల్దారు శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం వారు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రులు తప్పకుండా పాఠశాలలకు పంపాలని వారు ఎక్కడికి వెళ్లారన్న ది గుర్తించాలని వారికి కొన్ని రోజులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. దానితోపాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల తప్పనిసరిగా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని వారు కోరారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మండలానికి మంచి పేరు తీసుకుని రావాలని, అంచెలంచలుగా ఎదిగి దేశానికి గుర్తించ దగ్గ వ్యక్తులుగా మారాలని వారు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు, ఉపాధ్యాయులు అరవింద్ కుమార్, వారితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవానికి పటిష్ట భద్రతా చర్యలు

- జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

పుట్టపర్తి, మార్చి 11, ప్రభాతవార్త : జిల్లాలోని కదిరి పట్టణంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి రథోత్సవంను ఈ నెల 13వ తేది సోమవారం జరుగుతున్నందున ఇందుకుగాను ముగ్గురు డిఎస్‌పిలు, 10 మంది సిఐలు, 15 మంది ఎస్ఐలు, 110 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 90 మంది ఎఆర్ కానిస్టేబుళ్ళు, 100 మంది హోంగార్డులు, ఎపిఎస్‌పి ఒక ప్లటూన్ (26 మంది) తో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్‌పిరాహుల్‌దేవ్ సింగ్ తెలియజేశారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి భక్తులు మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అధికసంఖ్యలో పాల్గొననున్నారు. అదే రోజు ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా పట్టణంలో జరుగుతున్నందున భక్తులందరూ సంయమనం పాటిస్తూ పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా ప్రజలు కూడా తమవంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా నాయకులు దృశ్యం

పుట్టపర్తిటౌన్, మార్చి 11, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో శనివారం అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష టిడిపి నాయకులు మరో వైపు ప్రజా సంఘాలు ప్రచారం నిర్వహించారు. చివరి రోజు శనివారం వైసిపి నాయకుడు వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, తిప్పన్న, కన్వీనర్ రంగారెడ్డిలు ప్రచారం చేశారు. టిడిపి అభ్యర్థి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ కన్వీనర్ రామాంజినేయులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, గంగాధర్, ప్రభాకర్ తదితరులు ప్రచారం నిర్వహించారు. అలాగే ప్రజా సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థి పోతుల నాగరాజుకు ఓటు వేయాలని సిఐటియు నాయకులు ఇంతియాజ్, ఇఎస్‌వెంకటేశులు ప్రచారం నిర్వహించారు.

మోడి మద్దతుతో ఆదాని దేశంపై దాడి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

పుట్టపర్తిటౌన్, మార్చి 11, ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడి మద్దతుతో దేశంలోని త్రిపి అంగుళం ఆక్రమించడానికి అదాని పాల్పడుతున్నాడని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎన్.వెంకటేష్‌లు విమర్శించారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో దేశానికి అదాని ముప్పు అన్న పుస్తకాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంతకుముందు చరిత్రలో విదేశీ దురాక్రమణలను చూశామని, ఇప్పుడు ఏకంగా స్వదేశీ దురాక్రమణాలను చూస్తున్నామన్నారు. దేశంలో ప్రతి అంగుళాన్ని మోడి మద్దతుతో తన సొంతం చేసుకోవడానికి దాడి చేస్తున్నాడని, అందుకు మనరాష్ట్రం మినహాయింపు కాదన్నారు. రాష్ట్రంలో కృష్ణపట్నం పోర్టు, గన్నవరం పోర్టు, సొంతం చేసుకోవడమేకాక విశాఖలో డేటా పేరుతో 400 ఎకరాలు అతిచవకగా గుంజుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. సోలార్ విద్యుత్ పేరుతో వేలాది ఎకరాలు అదానికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ కర్మాగారం, పంపుడ్ స్టోరేజ్ హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో గిరిజనుల ఉనికికే ప్రమాదం ముంచుకువస్తోందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిన వైసిపి ప్రభుత్వం అదానికి అడింగిందల్లా అప్పనంగా అందిస్తున్నదన్నారు. సంక్షేమ పథకాల ఆశ చూపి రాష్ట్ర ప్రకృతి సంపదను అదాని కొల్లగొడుతున్నా ప్రభుత్వం నోరుమెదపకుండా ఉందన్నారు.రాష్ట్రాన్ని, దేశాన్ని ఎడాపెడ దోచుకుంటున్నారని, ప్రజల ఆస్తులను కాపాడుకోవడానికి ప్రజలు రాజకీయ పార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ పుస్తకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వాస్తవాలు ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర, పెడపల్లి బాబా, గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన హజరత్ మస్తాన్‌వలి ఉరుసు మహోత్సవాలు


దర్గా చాదర్‌గలఫ్ నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, మార్చి 11, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులో వెలసిన హజరత్ సయ్యద్‌షా మస్తాన్‌వలి 120వ ఉరుసు మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం 05:00 గంటలకు దర్గాకమిటీ మేనేజర్ అతావుర్‌రహిమాన్ స్వగృహం నుండి చాదర్ గలఫ్‌ను మస్తాన్‌వలి మజార్‌పై ఉంచడంతో ప్రారంభమై, రాత్రి 09:30 గంటలకు పూలచాందినీతో ఫకీరుల డప్పు వాయిద్యాలమధ్య పురవీధులలోఊరేగింపుగా గంధంమహోత్సవం నిర్వహించారు. సాయంత్రం 05 గంటలకు చాదర్ గలఫ్ అనంతరం వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు షాజహాన్, గ్రామసర్పంచ్ వార్డుమెంబర్లకు దర్గావారు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు,ప్రజలకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గాకమిటీ మేనేజర్ అతావుర్ రహిమాన్, హిందూ, ముస్లిం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మృతి చెందిన జబీవుల్లా (ఫైల్‌ఫోటో)

కొత్తచెరువు, మార్చి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని లోచర్ల గ్రామ సమీపంలో ఆటోను ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఓయవకుడు మృతి చెందగా మరోఇరువురికి గాయాలైన సంఘటన శనివారంచోటు చేసుకుంది. ఎస్ఐ కె.ఎం.లింగన్న తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తచెరువు గ్రామానికి చెందిన షౌకత్‌వలి కుమారుడు జబీవుల్లా(19) తన స్నేహితులతో కలిసి పెనుకొండ వైపు వెళుతుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి వారి ముందు వెళుతున్న ఆటోను వెనుకవైపు నుండి బలంగా ఢీకొన్నారు. ఈ సంఘటనలో జబీవుల్లాకు తలభాగంలో తీవ్రగాయాలు కాగా, స్నేహితులైన మారుతికి భూజలకు, మరో యువకుడు కార్తీకు స్వల్పగాయాలు అయ్యాయి. దీంతో వారిని హుటాహుటిన శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో జబీవుల్లా మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. దీనిపై మృతి చెందిన యువకుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగన్న తెలియజేశారు.

ఎంఎల్‌సి అభ్యర్థి గెలుపుకై వైకాపా నేతలు ప్రచారం

వైకాపా నేతలు ప్రచారం చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త

వైకాపా బలపరిచిన పశ్చిమరాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం వైకాపా నేతలు గుత్తి, గుత్తిఆర్ఎస్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్ బిందె వరలక్ష్మి, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పలు వార్డుల్లో కలియతిరిగారు. ఓటర్లను అభ్యర్థిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, క్రషర్ మధుసూదనరెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రంగస్వామి, రమేష్‌రెడ్డి, షఫి, రామకృష్ణ, అన్సర్, భీమలింగ, కౌన్సిలర్లు నదిముల్ల ఫారూక్, వరదరాజులు, వాల్మీకి శివ, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల్లో కృత్రిమ గర్భదారణకు అడుగులు

పశువైద్య సేవలు నిర్వహిస్తున్న డాక్టర్

బెలుగుప్ప, మార్చి 11 ప్రభాతవార్త : మండల పరిధిలోని అనిమిరెడ్డిపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు కృత్రిమ గర్భిణీల దిశగా అడుగులువేస్తోందని, పశువర్ధకశాఖ డాక్టర్ రమేష్ పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. గత సంవత్సరాల్లో పశువులకు కృత్రిమ గర్భదారణ చేసే వారమని, ఇప్పుడు మేకలు, గొర్రెలకు సైతం కృత్రిమ గర్భదారణ చేసి మేకల్లో మూడు నాలుగు జాతులు వచ్చే విధంగా, గొర్రెల్లో బలిష్టమైన రెండు మూడు గొర్రెలను పెంచే విధంగా వస్తాయని, ఈ కృత్రిమ గర్భిణీ దార రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిభిరం

వైద్యం చేస్తున్న వైద్యురాలు

బెలుగుప్ప, మార్చి 11 ప్రభాతవార్త : మండల పరిధిలో బూదిగుమ్మ రామసాగ్రంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మైసూర్ సర్వధర్మ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీ నమతమ్మ ఆశీస్సులతో ఉచిత శిభిరానికి ఆ గ్రామ ప్రజలు విశేషంగా నిర్వహించారు. ఈ వైద్య శిభిరానికి గ్రామ సర్పంచు కేశవరెడ్డి ఆధ్వర్యంలో 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, స్త్రీ వైద్య నిపుణులు విజయలక్ష్మి, చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించారు. వచ్చిన వారికి ఉచిత మందులు అందజేశారు. అందులో భాగంగా సర్పంచు కేశవరెడ్డి మాట్లాడుతూ.. మండలంలో మారుమూల గ్రామానికి వచ్చిన ఉచితంగా సేవలు అందించడం వల్ల ఎంతో సంతోషకరమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, ప్రసాద్, సావిత్రమ్మ, వన్నూరమ్మ, మల్లికా భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సజావుగా జరుగడానికి పకడ్బందీ చర్యలు

-ఉరవకొండలో పోలింగ్ కేంద్రాల పరిశీలనలో తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్-టీచర్స్ పోలింగ్ బూత్‌లో వీడియోగ్రఫీ, పట్టుభద్రుల బూత్లలో సీసీ కెమెరాలు

ఎస్.కె.ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ సిబ్బంది

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో ఈనెల 13న జరుగనున్న పోలింగ్ ఉరవకొండలో సజావుగా జరుగడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ తెలిపారు. శనివారం ఆయన డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, సీఎస్‌డీటీ రమేష్‌బాబు సిబ్బందితో కలిసి పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండలంలో 2,093 మంది పట్టభద్రులు, 187 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని పట్టభద్రుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 165, 166 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయుల కోసం ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 71వ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారీ కేడింగ్ చేయిస్తున్నామన్నారు. ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రంలో వీడియోగ్రఫీ, పట్టభద్రుల పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 13న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..!

- ఉరవకొండలో నిస్వార్థ సంస్థ ఆధ్వర్యంలో భారీ హరిత ర్యాలీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న నిస్వార్థ సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించాలని నిస్వార్థ సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, ఈశ్వరీయ బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం ప్రతినిధి పుష్ప అక్క, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు టి.గణేష్‌బాబు, యం.సి.జయకృష్ణ, జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ తదితరులు పిలుపునిచ్చారు. నిస్వార్థ నవతర సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉరవకొండలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థులచే చేపట్టారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నుండి ప్రధాన రోడ్డు గుండా వందలాది మంది విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులతో హరిత ర్యాలీ నిర్వహించారు. తాటికొండ వెంకట్ మాట్లాడుతూ జిల్లా ఎడారి కాకుండా ఏర్పడిన శ్రీ.జి.ప్రకృతి ధర్మపీఠం సభ్యురాలు, విదేశాల్లో భారత్ తరుపున షటిల్ బాడ్మింటర్‌లో పాల్గొన్న తొలి మహిళ, కేంద్ర ప్రభుత్వ జీఎస్టీశాఖలో జాయింట్ కమీషనర్, ద్రోణాచర్యా అవార్డు గ్రహిత పుల్లెల గోపీచంద్ వదిన అయిన శారద సౌజన్యంతో 50వేల రూపాయలు విలువచేసే బాదం, అల్లనేరేడు, మహాఘని, కానుగ తదితర 408 మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈక్రమంలో మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షిస్తున్న విద్యార్థులను గుర్తించి వారికి 500 రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, సురేష్, శ్రీవాణి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు బంద్

పుట్టపర్తిరూరల్, మార్చి11, ప్రభాతవార్త

జిల్లాలో అన్నిరకాల మద్యం దుకాణాలు మూతపడ్డాయి. శనివారం సాయంత్రం 04:00 గంటల నుండి 13వ తేది సోమవారం సాయంత్రం 04:00 గంటల వరకు మొత్తం 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసి వేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు టీచర్, గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ప్రలోభాలకు తావివ్వకుండా ఉండేందుకు అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్

అనంతపురం-కడప-కర్నూల్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఓటర్లుగా నమోదు చేసుకున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగలకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఈ నెల 13వ తేదిన స్పెషల్ క్యాజ్యువల్ లీవ్‌ను మంజూరు చేయాలని భారత ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

200 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

జ్యోతి ప్రజ్వలన దృశ్యం

సన్మాన దృశ్యం

అమరాపురం, మార్చి 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ బెంగళూరు శంకర్ ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి ఆపరేషన్ల మెగా 12వ వైద్య శిబిరం శనివారం అమరాపురం ప్రాథమిక పాఠశాల నందు జ్ఞాన వృక్ష ట్రస్ట్ చైర్మన్ వరప్రసాద్, బిపి. రాకేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో దాదాపు 200 మంది వృద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత మెగాకంటి వైద్య శిబిరాన్ని అమరాపురం సర్పంచ్ వాగేష్ మాజీ జెడ్పిటిసి కె. నరసింహమూర్తిలు జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. అదే విధంగా ఉచితకంటి వైద్య శిబిరం నందు వారు పాల్గొని నిర్వాహకులతో మాట్లాడుతూ వృద్ధులకు కంటివైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అనంతరం మాజీ ఎమ్మెల్యే ఈరన్న కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్. ఉషా, అక్షితలు 62 మంది వృద్ధులను కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి ఆపరేషన్ల నిమిత్తం బెంగళూరుకు తరలించారు. ఈ కార్యక్రమం నందు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నిరంజన్, విద్యాసాగర్, బాలాజి, శివన్న, రంగదామ, బాబు, రాజేష్, శైలజా తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు గట్టి బలమున్న తేదేపా అభ్యర్థిని గెలిపించండి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

అగళి, మార్చి 11 ప్రభాతవార్త : బెంగుళూరు తెలుగుదేశం ఫోరం ఆధ్వర్యంలో సరిహద్దు ప్రాంతమైన మడకశిర గ్రాడ్యుయేట్స్ ఉపాధి కోసం బెంగుళూరు వెళ్లగా అక్కడే జెడిఎస్ఎమ్మెల్యే మంజునాథ్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరై ప్రసంగించారు. 13వ తేది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. అందులో భాగంగా మడకశిర నియోజకవర్గంలోని పట్టభద్రులు అధిక శాతం మంది ఉపాధి కోసం బెంగుళూరుకు వలస వెళ్లారు. వలస ఓటర్లను ఆకర్షించాలన్న ఉద్దేశ్యంతో ప్రత్

03ATP11_03ATP11.qxd 11-03-2023 PM 11:19 Page 1

ఉపాధి కల్పన, పెట్టుబడుల సాధనలో ఏపి దేశానికే ఆదర్శం

- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

సాంబశివారెడ్డి

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా యువతకు ఉపాధి కల్పన జరిగిందని, మూడున్నర ఏళ్లలో సిఎం జగన్ ఏకంగా 2.7 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 4 లక్షల కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు యువతకు కల్పించారని, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఎస్ఎంఎస్‌ల స్థాపన ద్వారా రాష్ట్రంలో 13.65 లక్షల ఉద్యోగాల కల్పన జరిగిందని, పరిశ్రమలో స్థానిక యువతకు 75శాతం రిజర్వేషన్ల కింద ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం అందించిందని తెలిపారు. పెట్టుబడుల సాధన, ఉపాధి కల్పన, సంక్షేమ పథకాలు, బిబిటి రంగాల్లో ఏపి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. విశాఖలో ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ద్వారా రాష్ట్రానికి 13 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించినట్లు గుర్తు చేశారు. సీఎం జగన దార్శనీకతతో విద్యా రంగంపై ప్రభుత్వంపై చేస్తున్న ఖర్చు భావి ఆంధ్రప్రదేశ్‌కు కీలకంగా ఉండనుందని వివరించారు.

భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించండి

గార్లదిన్నె, మార్చి 11 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి భూమిరెడ్డిరాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదిన నిర్వహిస్తున్నటువంటి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును తెలుగుదేం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బలపర్చిన భూమిరెడ్డిరాంగోపాల్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్,క్లస్టర్ శ్రీనివాసులు, బూడిద కృష్ణ, చలపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

గార్లదిన్నె, మార్చి 11 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె మండల పరిధిలో పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డిని మీ అమూల్యమైన ఓట వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి వెనపూస రవీంద్రారెడ్డి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నేతలు

రాష్ట్రంలో నిరంకుశ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి యువ నాయకులు పుచ్చకాల రాము పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.శ్రీనివాసులు, కొర్రపాటి కృష్ణమూర్తి, మురళీ, బొగ్గు పెద్దన్న, జగ, సోము, కె.నారాయణస్వామి, నాగార్జున, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

అనంతపురం అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం పట్టణం ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచన మేరకు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గుర్రం నాగభూషణం సలహా మేరకు శనివారం ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాల్సిందిగా అనంతపురం పట్టణం బోయ వీధిలో పట్టభద్రులను కలిసి వారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 20 ఏరియా ఇన్‌చార్జ్ అండ్ టిడిపి డాక్టర్ సెల్ స్టేట్ సెక్రెటరీ డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్, 21వ ఏరియా ఇన్‌చార్జ్ చెరుకు తోట పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనకొండ్ల దళితులకు రక్షణ కల్పించాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

దళితులపై వరుస దాడులకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శనివారం దాడికి గురైన కొనకొండ్ల దళితులను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం దళితులకు రక్షణ కల్పించాలని దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ సాకే నరేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీలను రాజకీయ కోణంలో చూడరాదని పేదలుగా అను నిత్యం అణచివేత, దోపిడి పీడనలకు గురవుతున్న వారిగా చూడాలన్నారు. రాజకీయ, ఆర్థిక సామాజిక చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఇప్పటికీ గ్రామాల్లో కుల వివక్షత చూపడం బాధాకరమన్నారు. సామజిక చైనత్యం కల్పించాలన్నారు.

స్పందన కార్యక్రమం రద్దు

అనంతపురం క్రైం, మార్చి 11 ప్రభాతవార్త

ఈ నెల 13వ తేది సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం స్పందన రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సహించండి

- విద్యార్థుల తల్లిదండ్రులకు డిఈఓ ఎం.సాయిరాం సూచన

మాట్లాడుతున్న డిఇఓ ఎం.సాయిరాం

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయని, అందువల్ల మీ పిల్లలను చదువుకునే విధంగా ప్రోత్సహించాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం సూచించారు. శనివారం నగరంలోని కస్తూర్బా నగర పాలక బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్-2లో టీచర్లు, తల్లిదండ్రులతో నిర్వహించిన కమిటీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్షలు దగ్గరకు వస్తున్నాయని, అందులో భాగంగా తల్లిదండ్రులతో పరీక్షల పరంగా వారి పిల్లల పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రతి విద్యార్థి తమ అమూల్యమైన సమయమును నూరు శాతం ఉపయోగించుకునే విధంగా పరీక్షల కొరకు సంసిద్ధులయ్యే విధంగా విద్యార్థులకు అవకాశాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివైఈఓ పద్మప్రియ, హ్రీచ్ఎంఓ, ఏపిఓ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

రుద్రం పేటలో డీఈఓ నైట్ విజన్

విద్యార్థులతో నోట్ బుక్‌ని చదివిస్తున్న డీఈఓ ఎం.సాయిరాం

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

నైట్ విజన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం నైట్ విజన్ కార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు ఇంటి దగ్గర ఏ విధంగా చదువుతున్నారని ఆరా తీశారు. అలాగే విద్యార్థుల వర్కు నోట్ బుక్కులను పరిశీలించారు. అదే విధంగా 8వ తరగతి విద్యార్థులు బై జూస్ ట్యూబులు వినియోగిస్తున్నారా.. లేదా.. అని కూడా ఆరాతీశారు. సమయాన్ని వృథా చేయకుండా టీవీలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి బాగా చదువుకుని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థి ప్రవీణ్‌కుమార్ సరిగ్గా చదువుకోకపోవడంతో డీఈఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచర్లను,పిల్లలను రివ్యూ చేయకపోవడంపై హెచ్ఎంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారంలోపు తప్పులను సరిదిద్దుకోవాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్ఎంని హెచ్చరించారు. తప్పులు లేకుండా చదవాలని విద్యార్థికి సూచించారు. తప్పులు అందరు చేస్తామని, వాటని సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ డీఓ పద్మప్రియ ఎంఈఓ వెంకటస్వామి, హెచ్ఎం ఉషారాణి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలపై దాడి చేసిన బోయ బిసి, కులస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పిఎస్ నేత కెబి మధు

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న కెబి మధు

ఉరవకొండ నియోజకవర్గంలో కొనకొండ్ల గ్రామ మాదిగలపై బోయ కులస్తులు యస్సీ కాలనీలోకి వచ్చి మాదిగల యువకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి ఉరవకొండ నియోజకవర్గం నాయకులు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన మాదిగలను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెట్టుకళ్ల, లక్ష్మినారాయణ, రామాంజి నేయులు, రాము, లింగమ్మ, లక్ష్మి, శివ అనువారిపై మూకుమ్మడి దాడి చేశారు. రెండు కార్లను ధ్వంసం చేసి ఎస్సీ కాలనీలోకి దాదాపు 200మంది బోయ కులస్తులు వచ్చి దాడి చేశారిన తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన వారిలో దాడికి గల కారణాలు అడిగి తెలుసుకుంటున్న కొత్త కోట ఎరిస్వామి, కొనాపురం ఎరిస్వామి, పాల్తూరు ఆనంద్, మాదిగయల్లన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న పిడిఎఫ్ నేతలు

అనంతపురం అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త

ప్రజా సంఘాలు పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం అభ్యర్థిగా పోతులనాగరాజును, టీచర్స్ఎమ్మెల్సీ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని శనివారం నగరంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వారా, డివైఎఫ్ఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ మెడికల్ రెప్రజెంటేటివ్ యూనియన్, ఆవాజ్, కెవిపిఎస్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నగరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. టవర్‌క్లాక్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు షాపుల్లో ప్రచారంచేస్తూ పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ గేయానంద్, సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు, పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు పాల్గొని పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అధికార పార్టీ చేస్తున్నటువంటి దుర్మార్గాలను, ప్రలోభాలను ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేంద్ర, వెంకట నారాయణ, ఆర్‌వి నాయుడు, మన్నీల రామాంజి, ప్రకాష్, బూబు, మూర్తుజ, రామిరెడ్డి కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలు వలి, ముస్కిన్, మసూద్, ఇర్ఫాన్ గఫూర్ రైతు సంఘం నాయకులు నాగరాజు, బాల రంగయ్య, డివైఎఫ్ఐ నాయకులు రాజు, శీను, నాగభూషణం, ఎరిస్వామి, ప్రసాద్, ఇస్మాయిల్, ఫకృ, ఐద్వా నాయకురాలు నాగమ్మ, లాలెమ్మ, మబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

గార్లదిన్నె, మార్చి 11 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని పెన్నా పరివాహక గ్రామ ప్రాంతాల్లో ఎవరైనా రాత్రి సమయాలలో అక్రమ ఇసుక రవాణా తరలిస్తూ పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించడం ఉండదని అందుకు పెన్నా పరివాహ ప్రాంత గ్రామీణ ప్రజలు ఎవరైనా పెన్నా నది నుంచి అక్రమంగా రాత్రి సమయాలలో ఇసుక ట్రాక్టర్లు తరలిస్తున్నట్లుఉంటే సమాచారం తెలియజేయాలని అలాంటి వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అలాగే ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉంటే సమాచారం తెలియజేయాలని, ఎవరైనా చట్ట పరిధిలో లోబడి వ్యవహరించాలని తెలియజేశారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

అనంతపురం టౌన్, మార్చి 11 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో బలపనూరు అశోక్

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని, కౌన్సిల్ అభ్యర్థి రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి శమంతకమణి తనయుడు బలపనూరు అశోక్ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల సందర్భంగా బలపనూరు అశోక్ నియోజకవర్గాల్లోని ఓటర్లకు బ్యాలెట్‌పత్రాల నమూనాలను చూపిస్తూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా పర్యటించారు. సంక్షేమ పాలన మా యువనేత రాష్ట్ర ముఖ్యమంత్రి ఏంటో ప్రపంచానికి తెలియజేశారని ప్రజా సంక్షేమంలో జగన్‌మోహన్‌రెడ్డి భారతదేశంలోనే విప్లవాత్మకమైన పాలన అందించాలని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట వేశారని తెలిపారు. ఓటర్లు ప్రతిపక్షాల అబద్దపు ప్రచారాలను నమ్మకుండా తమ అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

నూతన గృహ ప్రవేశానికి హాజరైన బండారు శ్రావణిశ్రీ

కానుక అందజేస్తున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మధు యాదవ్ నూతన గృహ ప్రవేశానికి శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన గృహ కుటుంబ సభ్యులకు కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిడిపి నేతలు సి.వెంకటేష్, చితంబరదొర, పెరవలి చిదానందనాయుడు, జి.సి.బాబు, చిన్న జలాలపురం సుధాకర్, సిపిఐ నాయకులు చెన్నప్ప యాదవ్, బోయ సత్యనారాయణ, అక్బర్, చిన్న జలాలపురం సుధాకర్ శివపురం ఎరిస్వామి, నేసే మధు, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశానికి హాజరైన డేగల : మండల కేంద్రంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మధు యాదవ్ నూతన గృహ ప్రవేశానికి శనివారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, పెద్దనాగముని, వెంకటేష్, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, ఎం.ఎరిస్వామి, తరిమెల చిరంజీవి తదితరులు హాజరయ్యారు.


కానుకలు అందజేస్తున్న డేగల కృష్ణమూర్తి

ఘనంగా టిసి వరుణ్ జన్మదిన వేడుకలు

బుక్కరాయసముద్రం మార్చి11 ప్రభాతవార్త

కేక్‌కట్‌చేస్తున్న జనసేన నాయకులు

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వీరభద్రస్వామి దేవాలయం లో శనివారం జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ జన్మదిన వేడుకలు ఘనంగ నిర్వహించారు.జన్మదిన సందర్భంగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. టిసి వరుణ్ చేసిన సేవలు ఎనలేనివి.రాజకీయాల్లో రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలి.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి సాకే మురళికృష్ణ,జిల్లా సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి,మండల అధ్యక్షులు ఎర్రిస్వామి,మండల నాయకులు పెద్దరాజు,అశోక్,ఏకాంత పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

బుక్కరాయసముద్రం మార్చి 11 ప్రభాతవార్త

ఆర్థికసహాయం అందజేస్తున్న బండారుశ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పొడరాళ్ళ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మంత్రి ఓబిలేష్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. శనివారం శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ పొడరాళ్ళ గ్రామానికి వెళ్లి మృతి చెందిన ఓబిలేసు ఇంటికి పోయి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి, జొన్న రామయ్య, బంగిరాము,ఓబులపతి,పొడరాళ్ళ రవీంద్ర,రామచంద్ర, వడియంపేట శీనా, రాజన్న, నారాయణ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

నార్పల రూరల్, మార్చి 11 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సేవాస్ఫూర్తితో జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి జనసేన పార్టీ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ పిల్లలతో కేట్ కట్ చేయించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ టిసి వరుణ్ ప్రజా సమస్యలపై అనేక పారాటాలు చేస్తూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. టిసి వరుణ్ సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశ్రమ పిల్లలతో కలిసి దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తుపాకుల భాస్కర్, కలువాయి విశ్వనాథ్‌రెడ్డి, నడిమిదొడ్డి శివయ్య, పొన్నతోట రామయ్య, కుమ్మరి రమణయ్య, రాము, అశ్వర్థరెడ్డి, చరణ్‌కుమార్, బాబు, మండల జనసైనికులు పాల్గొన్నారు.

ఎస్సీ విద్యార్థుల ఖాతాకు జెవిడి జమ

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు మంజూరు చేయు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన మొత్తంలో తమ వాటాగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయు నగదును ఎన్‌పిసిఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ప్రకారం ఆధార్‌తో అనుసంధానం అయిన విద్యార్థి బ్యాంకు ఖాతాకు నేరుగా జమా చేస్తారని, కావున షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆధర్‌ను బ్యాంకు ఖాతాకు లింక్ చేసుకోవాలని సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వై.విశ్వమోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండండి

- వైసిపి ప్రలోభాలను తిప్పికొట్టండి
- ఏజెంట్లు ఎన్నికలు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలి
- ప్రలోభాలు, బెదిరింపులను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లండి
- ఎంఎల్‌సి ఎన్నికలపై మాజీ మంత్రి పరిటాల సునీత సూచనలు

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో

ఎంఎల్‌సి ఎన్నికల్లో కీలకమైన ప్రచారపర్వం ముగిసింది. ఇక నుండి మనం మరింత జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుందని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. ఈ నెల 13న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఆమె తన కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గం నాయకులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ఎన్ని పోలింగ్ బూతులు వున్నాయి, ఎంత మంది ఏజెంట్లు వుండాలన్న దానిపై చర్చించారు. ఇప్పటి నుండి ఎన్నికలు పూర్తయ్యే సమయం వరకు అంటే ఈ నెల 13న సాయంత్రం 4 గంటల వరకు అప్రమత్తంగా వుండాలని సూచించారు. ఎవరూ ఎక్కడా నిర్లక్ష్యంగా వుండవద్దన్నారు. వైసిపి నాయకులు ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశం వుందని ఇలాంటి వాటిపై నిఘా వుంచాలన్నారు. ఎవరైనా ప్రలోభాలకు పాల్పడితే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వారు స్పందించకపోతే నా దృష్టికి తీసుకొస్తే రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. పోలింగ్ రోజు ఏజెంట్లు మరింత అప్రమత్తంగా వుండాలన్నారు. ఎవరు ఓటరు, ఎవరు ఓటరు కాదన్నది జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. టిడిపి సానుభూతి పరులుగా వున్న ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే అవకాశం వుంటుందని అలాంటి వాటి విషయంలో కూడా మీరు అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం ఖాయమని పరిటాల సునీత ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా పంపిణీ బియ్యం పట్టి వేత

రాప్తాడు, మార్చి 11 ప్రభాతవార్త

ప్రజా పంపిణీ బియ్యాన్ని చూపుతున్న పోలీసులు

అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఒక బొలెరో వాహనం నెం.ఎపి04టియు-2990ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకుని రాప్తాడు పోలీసులకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌చార్జ్ ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం వి అండ్ ఇ డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సిఐ రామారావు, డిసిటిఓ విజయలక్ష్మి, హెచ్‌సి మారెన్న, సిబ్బంది, గోపినాథ్, రీ సర్వే డిటి రాప్తాడు మండలాలకు రాబడిన పక్కా సమాచారంతో శనివారం రాప్తాడు మండలం, హంపాపురం క్రాస్, ఎన్‌హెచ్-44 రోడ్డు వద్ద దాడులు నిర్వహించి పై తెలపిన వాహనమును, 34 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంను సీజ్ చేయడం జరిగింది. జోగి వెంకట రాముడు, హరి, కురుబ మాధవి, బి.హర్షవర్ధన్‌లు అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈసి చట్టం 19955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం, పైన పేర్కొన్న నలుగురు నింధితులపై క్రిమినల్‌కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

రాజు కుటుంబానికి అండగా ఉంటాం

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

దేరంగుల రాజు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో అనారోగ్యంతో శనివారం మృతిచెందిన దేరంగుల రాజు కుటుంబానికి అండగా ఉంటామని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులతో పేర్కొన్నారు. శనివారం దేరంగుల రాజు అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకుని మృతుని ఇంటికి వెళ్లి సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి నివాళులు అర్పించారు. ఆయన వె

పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి, మార్చి 11 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలం గట్లు సమీపాన బ్రాహ్మణపల్లి రోడ్డులోని అన్నమాచార్య ఇంగ్లీష్ మీడియం 4వ వార్షికోత్సవంలో శనివారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యానికి, సిబ్బందికి విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల నాల్గవ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉన్నత విద్యను అందజేస్తూ మంచి వసతి సౌకర్యాలు, సేవలు అందజేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌నాయక్‌ను వారు అభినందించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను విద్యార్థులకు వెసులుబాటు కల్పించడాన్ని చూసి ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచు శుభలేఖ విశ్వనాథ్, రాఘవేంద్ర, ఎస్టీ సెల్ కృష్ణనాయక్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, చలపతి నాయక్, సర్పంచు మణికంఠా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోహిని అవతారంలో ఉన్న శ్రీహరికి విశేష పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

మోహిని ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి టౌన్, మార్చి 11 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత విశిష్టమైన అవతారమైన మోహిని ఉత్సవంలో శనివారం కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి సతీమణి ఉషారెడ్డిలు విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు మోహిని అవతారంలో శ్రీహరి, కదిరి పట్టణ వ్యాప్తంగా వివహరించి భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మోహినీ ఉత్సవ రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రదాన అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు పూర్తి

-జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

పుట్టపర్తి, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13వ తేది ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టబందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శనివారం జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విభాగానికి ఐదుగురు డిఎస్‌పిలు, 7 గురు సిఐలు, 34 మంది ఎస్‌ఐలు, ఎఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుళ్ళు 72 మందిని, కానిస్టేబుళ్ళు 267 మందిని, హోంగార్డులు 86 మందిని, మహిళా సంరక్షణా కార్యదర్శులు 110 మందిని, ఎఆర్ కానిస్టేబుళ్ళను 132 మందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఆయన తెలియజేశారు. అలాగే ఓటర్లను ఉద్దేశిస్తూ తగు సూచనలు జారీ చేశారు. జిల్లాలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఎన్నికల నియమావళి నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఆర్‌ఓ అధికారి ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్‌లు, ఐపాడ్, ట్యాబ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, నీళ్ళు, పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్ళడానికి అనుమతి లేదన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వల్ల 144 సెక్షన్ అమలులో ఉంటుంది కనుక పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎవరూ గుంపులుగా ఉండరాదన్నారు. ఎవరూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడడం చేయరాదన్నారు. డబ్బు, మద్యం, వస్తువుల ఎర చూపి ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రలోభాలకు పాల్పడరాదన్నారు. పోలింగ్ బూత్ లోపల ఫోటోలు, వీడియోలు తీసి ఎన్నికల నియమనిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్టు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, అతిక్రమించినా చట్టవ్యతిరేకంగా ప్రవర్తించినా ఎన్నికల కమీషన్ వారికి స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

ఇక ఎన్నికల ప్రచారం నిషిద్ధం

- నేటిసాయంత్రం 8 గటలలోగా పోలింగ్ ఏజెంట్ల వివరాలు అందించండి
- మార్చి 14లోగా కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు ఇవ్వండి
- ఆరు జిల్లాల నివాసితులు ఏజెంట్లుగా అర్హులు
- ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ప్రతినిధులు ఏజెంట్లుగా ఉండరాదు

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో

నేటి నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు కట్టి వేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. నేరుగా ఓటర్లను కలవడం నుంచి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు, నేరుగా మొబైల్‌కు చేసే మెజేస్‌లు, సోషల్ మీడియా నూతన ప్రచార పోస్టులపై నిషేదం ఉంటుందన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు నేడు సాయంత్రం 8 గంటలలోగా పోలింగ్ ఏజెంట్ల వివరాలు, మార్చి 14 లోగా కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందించాలన్నారు. కడప, కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, నంద్యాల జిల్లాల నివాసి అయిన వారు ఏజెంట్లుగా వ్యవహరించేందుకు అర్హులన్నారు. ఏజెంట్లు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా నమోదు అవ్వాల్సిన అవసరం లేదని, ఆరు జిల్లాల నివాసిగా ధృవీకరణ పత్రం ఉంటే చాలన్నారు. అయితే ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న వారు, స్థానిక సంస్థల్లో ఎన్నికైన వారిని ఏజెంట్లుగా నియమించుకోకూడదన్నారు. పోలింగ్ ఏజెంట్ పోల్ ప్రారంభానికి గంట నుంచి అరగంట ముందే ఉంటే బ్యాలెట్ బాక్సుల నిర్వహణ పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రానికి ఏజెంట్లు ఫార్మ్ 10, స్థానికత తెలియజేసే గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకువెళ్లాలన్నారు. జెఎన్‌టియు వర్సిటీలో నిర్వహించే కౌంటింగ్‌లో పాల్గొనే ఏజెంట్లకు ఫోన్లకు అనుమతి లేదన్నారు. వాహనాలు సైతం వర్సిటీ బయటే పార్కు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డార్‌ఓ గాయత్రిదేవి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు. నేటి నుంచి ఒక్కొ అభ్యర్థికి మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఇది వరకే ఎక్కువ వాహనాలకు అనుమతి తీసుకున్న వారు మూడు వాహనాలను ఎంపిక చేసుకుని ఆ వివరాలను నేటి సాయంత్రం 8 గంటలలోపుగా అందించాలన్నారు. ఉపాధ్యాయుల ఎన్నిక కోసం రెండు షిఫ్టుల్లో ఓట్ల లెక్కింపు జరిగే అవకాశం ఉందని, పట్టభద్రుల ఓట్ల లెక్కింపు మూడు రోజులపాటు రోజుకు మూడు షిఫ్టుల చొప్పున జరుగుతుందన్నారు. షిఫ్టుల వారీగా ఏజెంట్లను సైతం నియమించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రం నుంచి 100 మీటర్ల బయట కేవలం ఓటర్ల సహాయార్థం స్లిప్పుల పంపిణీ వంటి కార్యక్రమాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.

పోటీ చేస్తున్న అభ్యర్థులు

గుర్తింపు కార్డు ఉంటే సరి : ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే వారు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఓటరు స్లిప్పు ఉంటే సులభంగా ఓటు వేసేందుకు వీలవుతుందని, స్లిప్పు లేని పక్షంలో గుర్తింపు కార్డు ఆధారంగా వారి స్లిప్పును పోలింగ్ కేంద్రం వద్దే గుర్తించ ఓటు వేసే అవకాశం కల్పించే ఏర్పాట్లు చేశామన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ తదితరులు

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. శనివారం విజయవాడలోనిరాష్ట్ర సచివాలయం నుండి ఇంటర్మీడియట్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, సంబంధిత అధికారులతో రాస్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పుట్టపర్తి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఇంటర్మీడియట్ఆర్ఐఒ సురేస్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 04వ తేది వరకు ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 07:00 గంటల నుండి పరీక్షా కేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్‌టిసి వారికి సూచించారు. జిల్లాలో మొత్తం 39 పరీక్షా కేంద్రాలకు గాను ఇంటర్ మొదటి సంవత్సరం 9307 మంది, ఇంటర్ ద్వితీయ సంవత్సరం 12,597 మంది మొత్తం 21,904 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఇంటర్ పరీక్షల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా 9 మంది సిట్టింగ్ స్క్వాడ్, 4 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి లైవ్ స్ట్రీమింగ్ పర్యవేక్షణలో అత్యంత కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎస్‌హెచ్‌ఓ అధికారులు పోలీస్ స్టేసన్ నుండి ప్రశ్న పత్రాలను పోలీస్‌ఎస్కార్ట్‌తో పరక్షా కేంద్రాలకు తీసుకెళ్ళాలన్నారు.

ఏప్రిల్ 03 నుండి 18వ తేది వరకు 10వ తరగతి పరీక్షలు

ఏప్రిల్ 03 నుండి 18వ తేది వరకుఉదయం 09:30 గంటల నుండి 12:45 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురవాలాని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధి శాఖఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన సీనియర్ ఆల్ ఇండియా ఇంటర్ జోన్ నేషనల్ సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలు

క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఎస్కేయూ, మార్చి 11 ప్రభాతవార్త

సీనియర్ ఆల్ ఇండియా ఇంటర్ జోన్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ పురుషుల, మహిళల పోటీలు ఆర్డిటి అనంత క్రీడా గ్రామంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలకు భారతదేశంలోని వివిధ జోన్ల నుంచి 150 మంది మహిళ, పురుషుల క్రీడాకారులు పాల్గొన్నారు. భారతదేశంలోని నాలుగు జోన్ల నుంచి సౌత్‌జోన్, నార్త్ జోన్, ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్‌ల నుంచి నాలుగు పురుషుల, నాలుగు మహిళల జట్లు పాల్గొంటున్నాయి. ముఖ్య అతిథిగా ఆర్డిటి చైర్మన్ తిప్పేస్వామి, ఆలిండియా సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ట్రెజరర్ శ్రీకాంత్ తోరాట్, సీఈఓ ప్రవీణ్ అనొకర్, చీఫ్ కోచ్ రమణ, ప్రెసిడెంట్ ఎస్.శశిభూషణ్, ఆంధ్రప్రదేశ్ సిఈఓ శోభన్, తెలంగాణ శ్రీదేవి, ఓబులేసు, కొండారెడ్డి, నాగేంద్ర, ప్రభాకర్, రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి క్రీడాలను ప్రారంభించారు.

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు

- జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, మార్చి 11 ప్రభాతవార్త

జిల్లాలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి, ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసిసి) ఆర్‌ఓ అధికారి ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐపాడ్, ట్యాబ్స్, ఇతర ఎలక్ర్టానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్లడానికి అనుమతి లేదు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎవరు గుంపులుగా ఉండకూడదు. ఎవరు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదు. డబ్బు, మద్యం, వస్తువులు ఎర చూపి ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రలోభాలకు పాల్పడరాదు. పోలింగ్ బూతు లోపల ఫోటోలు,వీడిఓలు తీసి ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఎన్నకల నియమాలను ఉల్లంఘించినా/అతిక్రమించినా, చట్టవ్యతిరేకంగా ప్రవర్తించినా ఎన్నికల కమిషన్ వారికి, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

శాసనమండలి ఎన్నికలు వైఎస్ జగన్‌కు అగ్ని పరీక్ష

మొదటి పేజి తరువాయి...మద్దతుదారులను గెలిపించుకోవాలని టిడిపి, వామపక్ష పార్టీలు ప్రతి వ్యూహాలు రచిస్తూ ఎత్తుకు ప్రతిఎత్తులు వేస్తున్నాయి. ఈ విధంగా శాసనమండలి ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు ఉన్న నేపథ్యంలో అధికార వైసిపి శాసనమండలి ఎన్నికల గోదాములో ఎందుకు దిగింది..? వైసిపికి ఉన్న ధైర్యం ఏమిటి..? అనే ప్రశ్నకు ఈ ఎన్నికల ఫలితాలు తమకూ అనుకూలంగా ఉన్నాయని, ఓటరు దేవుళ్లు తమ ప్రభుత్వానికి అండగా నిలబడతారని వైసిపి వర్గీయులు వాదిస్తున్నారు. దానికి పలు కారణాలు ఇలా చెబుతున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నవరత్నాల పేరుతో వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. నాడునేడు పేరుతో స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి స్కూళ్లను అందంగా తీర్చి దిద్దారు. డిజిల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కార్పోరేట్ స్కూల్లోని విద్యార్థుల లాగా ఉండాలని ప్రభుత్వం, మున్సిపల్ స9ఉ్కల స్‌లో చదివే విద్యార్థులకు స్కూల్ డ్రస్సులు, బూట్లు అందించారు. అమ్మఒడి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు అవసరాల నిమిత ం డబ్బులను ప్రభుత్వ వేసోత ంది. ఈ విధంగా తదితర పథకాల ద్వారా విద్యా వ్యవస్థకు జగన్ ప్రభుత్వం తీఉకున్న చర్యల ద్వారా పిల్లల తల్లిండ్రులు, ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఓట్లు వేస్తారని వైసిపి వర్గీయులు ఆశిస్తున్నారు. అలాగే సచివాలయ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు తదితర వాటిలో పని చేసేందుకు సచివాలయ ఉద్యోగులను భారీ ఎత్తున నియమించి క్రమేనా వారి జీతాలు కూడా పెంచింది. వాలెంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 50 ఇళ్లకు ఒకరి చొప్పున వాలెంటీర్లను కూడా ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ఓట్లు కూడా గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో ఏకపక్షంగా పడుతాయని వైసిపి ప్రభుత్వం నమ్మకమని చెబుతున్నారు. దీంతోపాటు వివిధ సంస్థల్లో పని చేసే వైసిపి సానుభూతిపరుల, పార్టీ క్యాడరు కూడా ఎ న్నికల్లో తమకు అనుకూలంగా చెబుతున్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గీయులకు వేరువేరు రూపాల్లో వైస్ జగన్ ప్రాధాన్యత ఇచ్చారని ఆ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపిస్తుందని తమ పార్టీ అంచనా వేస్తున్నట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి. ఈ ధీమాతోనే శాసనమండలి ఎన్నికల్లో వైసి ఎదిగిందని ఆ పార్టీ వారు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులలో ప్రభుత్వం పట్ల కొంత వ్యతిరేకత ఉందనే ముందుగానే ప్రభుత్వం పసిగట్టడం వల్లే గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రైవేట్ స్కూలు టీచర్లకు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రభుత్వం కల్పించింది. నయాన భయాన పద్దతుల్లో ఎక్కువ ప్రైవేట్ స్కూల్ టీచర్లను కూడా ఓటర్లుగా చేర్పించారని ఆరోపణలు బలంగా లేకపోలేదు. ఉదాహరణకు ఒక్క పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాల్లో మొత్తం 28,148 ఓటర్లు ఉంటే అందులో ప్రవేట్ స్కూల్ టీచర్లు దాదాపు 11వేల మంది ఉన్నారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లు, ఉపాధ్యాయ టీచర్లతోపాటు పట్టభద్రుల ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్నందున రెండు ఎన్నికల్లో వారు తమకు అనుకూలంగా ఓట్లు వేసే అవకాశం ఉందని వైసిపి అంచనాలు వేసి చెబుతున్నారు. అయితే ఇల్లు అలికితేనే పండగ కాదు అన్న రీతిలో ఉపాధ్యా, ఉద్యోగ వర్గాలు వైసిపి ప్రభుత్వం తీరు పట్ల అసంతృప్తితో ఉన్నారని, ఈ ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపిస్తుందని విపక్ష పార్టీల వర్గీయులు వాదిస్తున్నారు. ముఖ హాజరు ప్రవేశ పెట్టడం, నెలనెల ఒకటవ తేదినే జీతాలు రాకపోవడం, ప్రభుత్వ నుంచి రావాల్సిన సదుపాయాలు సరిగ్గా అందక పోవడం, కక్షసాధింపు చర్యలకు దిగటం లాంటి కారణాల వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగలోకం ఈ ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఓట్లు వేస్తారని టిడిపి, వామపక్ష పార్టీల ముఖ్యులు చెబుతున్నారు. ఉద్యోగుల్లో ఉన్న అసంతృప్తి పోగొట్టేందుకే కాబోలు ఇటీవల రాష్ట్ర ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వ పెద్దలు చర్చలు జరిపి మార్చి నెల ఆఖరులోగా సమస్యలు పరిష్కరిస్తామని నచ్చజెప్పినట్లు క నిపిస్తోంది. ఏది ఏమైనా శాసనమండలి ఎన్నికలను అధికర, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని చెప్పవచ్చు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

మొదటి పేజి తరువాయి...మున్సిపల్ కేంద్రాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పాఠశాలలకు, అందులో పని చేస్తున్న సిబ్బందికి స్థానిక సెలవులను ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే ఉద్యోగులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ అప్లై చేసి ఓటు వేయవచ్చు అన్నారు. ఈ రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు 48 గంటలపాటు ఎలాంటి ప్రచారాలు నిర్వహించ రాదన్నారు. అలాగే బల్క్ ఎస్ఎంఎస్‌లు, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం, సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించారన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్‌లోకూడా వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, పోలింగ్ స్టేషన్‌కి బయట మీడియా కవరేజ్ కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో అభ్యర్థులు 49 మంది ఉన్నారు. కాబట్టి వారి ఏజెంట్లకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రంలోపల, బయట కుర్చీలు వేయడం జరుగుతుందన్నారు. పట్టభద్రులు ఓటింగ్ కోసం జంబో బ్యాలెట్ బాక్సులను వాడుతున్నామన్నారు. ఉపాధ్యాయుల కోసం పెద్ద బ్యాలెట్ బాక్సులు వాడుతున్నామని, గ్రాడ్యూయేట్, టీచర్లకు సరిపడేంత బాలెట్ బాక్సులను సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లాలో పోలింగ్ సిబ్బంది అందరికి శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలలో ఓటును ఎలా వేయాలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు స్విప్ కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. రేపటి రోజున జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్ నుంచి పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రిని తీసుకుని ఆయా పోలింగ్ స్టేషన్లకు వెళ్తారన్నారు. 13వ తేదిన పోలింగ్ పూర్తయ్యాక తిరిగి వారంతా జెఎన్‌టియులోని కౌంటర్‌కు విచ్చేసి బ్యాలెట్ బాక్సులను అందజేస్తారని, వాటిని జెఎన్‌టియులోనే ఏర్పాటు చేసి స్ట్రాంగ్ రూములో భద్ర పరుస్తామన్నారు. ఇతర జిల్లాలు మాత్రం తమ జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియెట్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి 14వ తేదిన అనంతపురంలోని జెఎన్‌టియు బ్యాలెట్ బాక్సులను తీసుకొచ్చి అప్పగిస్తారని వాటిని కూడా జెఎన్‌టియులోనే భద్ర పరచడం జరుగుతుందన్నారు.

జగన్ పాలనలో చదువురాని వారుకూడా పట్టభద్రులే..!

మొదటి పేజి తరువాయి...బుద్ధి చెప్పడానికి రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు అన్ని ఒక వేదికపైకి వస్తున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం, టీడీపీతోపాటు కొన్నిచోట్ల జనసేన పార్టీ పరస్పర అవగాహనతో ముందుకెళుతోందని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో పీడీఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు, టీడీపీ మద్దతుదారు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికు రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లకు కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శులు పి.మల్లికార్జున, సి.నారాయణస్వామి, సీనియర్ నాయకులు ఎస్.శివన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కె.మనోహర్, ఏఐటీయుసీ నాయకులు కె.చెన్నరాయుడు, మండల కార్యదర్శులు తలారి మల్లికార్జున, సుల్తాన్, తిమ్మయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెన్నోబిలేసు, మహ